జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజాల కోసం


కామారెడ్డి

ఆదివారం 19 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

## ప్రజా జ్యోతి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**తాడ్వాయి జనవరి 18 ప్రజా జ్యోతి** ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ ను తాడ్వాయి మండలం ఎమ్మార్వో రహీముద్దీన్ ,ఎంపీడీవో సాజిద్ అలీ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు వ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న ప్రజా జ్యోతి పత్రిక అని కొనియాడారు. ఎప్పట ి కప్పుడు తాజా వార్తలు అందిస్తూ, నిజాన్ని నిర్భయంగా రాసే విషయంలో కొత్త ట్రెండును క్రియేట్ చేస్తుంది అని వారు తెలిపారు. అతి తక్కువ కాలంలో పాఠకుల ఆదరణ పొందిన పత్రిక ప్రజా జ్యోతి పత్రిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రహీమ్ మోద్దీన్ ,ఎంపీడీవో సాజిద్ అలీ, పంచాయతీ సెక్రెటరీ అనిల్, మాజీ ఎంపీపీ అంబీర్ మధుసూదన్ రావు, క్యాతం బాలకిషన్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు..

# ప్రజలకు అందేలా చూస్తాం

### -స్థానిక ఎన్నికల గెలుపు కోసం సిద్ధంగా ఉండాలి

### -ఏఎంసి వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి

**తాడ్వాయి జనవరి 18 ప్రజా జ్యోతి** తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల గురించి గడపగడపకు ప్రచారం నిర్వహిస్తూ పథకాల గురించి తెలియజేయడం జరిగిందని ఏఎంసి వైస్ చైర్మన్ జక్కుల రాజి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా తెలిపారని తెలిపారు. జనవరి 26 నుండి కాంగ్రెస్ ప్రభుత్వం మరో నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రతి పేదవారికి ఇండ్లు ,ఇంటి స్థలం లేని వారికి స్థలం ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థులను ఎంపీటీసీ, జెడ్పిటిసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. సీఎం సహాయ నిధి చెక్కును 19000 రూపాయల చెక్కును మాసుల పాపయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, కంది విట్టల్, గణిశం కిషన్ రావు, మండల అధ్యక్షురాలు బలం బాయ్, మ్యడం బాలయ్య, గ్రామ అధ్యక్షురాలు విజయ, మంగలి రాధ ,మొల్ల షబానా వడ్ల కవిత, దోమకొండ లక్ష్మి, మలగరి లక్ష్మి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన వారికే రేషన్ కార్డులు – జిల్లా అధికారులు



**రాజంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలో శనివారం నిర్వహించిన రేషన్ కార్డుల సర్వేలో డి ఎల్ పి ఓ శ్రీనివాస్, రేషన్ కార్డ్ వెరిఫికేషన్ పరిశీలించారు. జిల్లా పౌర సరఫరాధికారి శ్రీనివాస్, రేషన్ కార్డులు అర్హులైన లబ్దిదారులకు మాత్రమే అందించబడతాయని వెల్లడించారు. ఈ సందర్భంగా, జాబి తాలోని రేషన్ కార్డులు పొందే లబ్దిదారుల ఇంట్ల వద్దకు వెళ్లి సమగ్ర సమాచారం సేకరించడాన్ని అధికారులకు సూచించారు. అలాగే, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో రఘురాం, పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సాగుకు యోగ్యం లేని భూములను గుర్తించాలి

**రామారెడ్డి జనవరి 18 (ప్రజా జ్యోతి)** సాగుకు యోగ్యంగా లేని భూములను పరిశీలించి వివరాలుబుసమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలోని భూములను కలెక్టర్ పరిశీలించారు. క్యాసంపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 330, 331, 332, 333 లలో గల 58 ఎకరాల భూములను పరిశీలించారు. ఇందులో 30 ఎకరాల భూమిని లే ఔట్ చేసి ఉందని, మిగతా 28 ఎకరాలు పంట సాగులో ఉందని అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, తహసీల్దార్ జనార్ధన్, వ్యవసాయ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు భూమిపై సర్వే: రెవెన్యూ అధికారుల తనిఖీ



**రాజంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో శనివారం ప్రభుత్వ భూమి అనే అనుమానంతో రైతు భూమిపై సర్వే నిర్వహించారు. ఈ సర్వే కార్యక్రమాన్ని మండల రెవెన్యూ అధికారిణి నయాబ్ తహసిల్దార్ సంతోషి ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్వేలో భాగంగా సాగుకు పనికిరాని ఇల్లు, ఇండ్ల కాలనీలు, రియల్ ఎస్టేట్ ఇండస్ట్రీస్, వెంచర్స్, నాలా కన్వెన్షన్లు, పౌల్ట్రీ ఫార్మ్స్, రాళ్లు-రప్పలతో కూడిన భూములను గుర్తించడం జరిగింది. ఈ ప్రక్రియలో వ్యవసాయ అధికారిణి ఏఈఓ శిల్పతో పాటు గ్రామస్తులు కూడా పాల్గొన్నారు. సర్వే అనంతరం అధికారులు భూమి వివరాలను గ్రామస్థులకు అడిగి తెలుసుకుని, తగిన సూచనలు అందించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించాలి

### డీఎస్ఓ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**రామారెడ్డి జనవరి 18 (ప్రజా జ్యోతి)** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందేలా కృషి చేయాలని డి. ఎస్. ఓ మల్లికార్జున బాబుకు జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గి రెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డు లేని వారు అధైర్య పడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించే బాధ్యత ప్రభుత్వాన్నిదని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రగోతం రెడ్డి, పోతుల చిన్న భాస్కర్ రెడ్డి, మద్దికుంట దయానంద్, తదితరులు ఉన్నారు.

## నూతన సభ్యుల చేరిక



**రాజంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని పెద్దయిపల్లి, శివాయిపల్లి గ్రామాల్లో శనివారం డ్వాక్రా గ్రూప్‌లలో సభ్యులుగా లేని మహిళలను గుర్తించి, వారికి కొత్త సంఘాలను ఏర్పాటు చేశారు. పెద్దయిపల్లి గ్రామంలో శ్రీశక్తి సంఘం పేరుతో 10 మంది సభ్యులను, శివాయిపల్లి గ్రామంలో అన్నపూర్ణ సంఘం పేరుతో 10 మంది సభ్యులను, అలాగే అయ్యప్ప సంఘం పేరుతో మరో 10 మంది మహిళలను చేర్చారు. ఈ సందర్భంగా ఐకేపీ ఏపీఎం సాయిలు మాట్లాడుతూ, ఈ సంఘాల ద్వారా మహిళలు తమ కుటుంబాల ఆర్థిక అభివృద్ధిని సాధించగలుగుతారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు శ్రీనివాస్, రమేష్, వివో అధ్యక్షులు అన్నపూర్ణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ హెల్త్ సెంటర్లో మానసిక వైద్య శిబిరం



**రాజంపేట, జనవరి 18 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లో మానసిక వైద్య శిబిరం నిర్వహించామని మానసిక వైద్యాధికారి డా. రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానసిక వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకొని కౌన్సిలింగ్ తీసుకోవడంతో పాటు, వైద్యుల సూచనల మేరకు మందులను సకాలంలో వాడితే రోగనివారణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అతినిద్ర, నిద్రలేమి, ఒత్తిడి, నిరాశ, నిస్పృహ వంటి మానసిక సమస్యలతో బాధపడేవారు మానసిక వైద్యుడిని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డా. రమణ కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, సూపర్వైజర్ మంజూర్, గంగామణి, ఏఎన్ఎం యాదమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శుభారంభం



**రాజంపేట (బిక్కనూర్), జనవరి 18 (ప్రజా జ్యోతి)** బిక్కనూర్ మండలంలో కొత్తరేషన్ కార్డుల పంపిణీకి త్వరలో ముహూర్తం కుదిరింది. మండలానికి 1,350 కొత్త రేషన్ కార్డులు మంజూరైనట్లు ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లబ్ధిదారులకు ఈ కార్డులు అందజేసే ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందని తెలిపారు. అదేవిధంగా, మండలానికి 11,009 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. ఇంటింటికీ వెళ్లి పూర్తిస్థాయి వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే, గ్రామసభల అనంతరం కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇటువంటి పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి



### - ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులు
### - దేమే కమ్మరి రాజు

**తాడ్వాయి జనవరి 18 ప్రజా జ్యోతి** నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా తాడ్వాయి మండలం కృష్ణాజివాడి గ్రామంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులు దేమే కమ్మరి రాజు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు 1982 లో పార్టీని స్థాపించి తెలుగు ప్రజలందరికీ ఓటు హక్కు విలువను రాజకీయ విలువలను తెలియజేసి తెలుగు ప్రజల చైతన్యానికి పెద్ద పీట వేశారని తెలిపారు. కూడు గూడు గుడ్డ అనే నినాదంతో తెలుగు ప్రజలను రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ముందుకు తెచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురుమ దత్తయ్య, సాయిలు, గంగారెడ్డి, నాగభూషణం, రాజకుమార్ ,ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



# వృద్ధాశ్రమంలో ఘనంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి పుట్టినరోజు





**రామారెడ్డి జనవరి 18 (ప్రజా జ్యోతి)** సహృదయ అనాధ వృద్ధాశ్రమంలో శనివారం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి పుట్టినరోజు సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమంలో నివసిస్తున్న 78 మంది అనాధ వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిదిగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. చంటి ముదిరాజ్ రావడం జరి గింది. ఈ సందర్భంగా సూర స్రవంతి కుటుంబ సభ్యులు, అ భిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశ్రమంలోనీ వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు జరిపారు. ఈ కార్యక్ర మంలో వృద్ధాశ్రమ నిర్వాహా కులు మహమ్మద్ చోటు, లక్ష్మి, ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షు రాలు చెట్టిపల్లి దేవిక, వరంగల్ జిల్లా కన్వీనర్ కోడి విజ యలత ,బండారి రాజు,సౌరం అభిలాష్, కల్పన,సురేష్ పాల్గొన్నారు.


# ప్రభుత్వ సంక్షేమ పథకాల పై గడపగడపకు ప్రచారం.



**నాగిరెడ్డి పేట్,జనవరి18(ప్రజాజ్యోతి)** నాగిరెడ్డి పేట్ మండలంలోని పోచారం గ్రామంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిరణ్ కుమార్,ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల పై గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారంటీలు, అలాగే ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారుల ఇంటి వద్దకు తీసుకువెళ్లి ఇవ్వడం, ఎల్ఓసీలు ఇప్పించడం రైతులకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం, రైతు రుణమాఫీ గురించి, జనవరి 26 నుంచి ప్రభుత్వం అందించే నాలుగు సంక్షేమ పథకాలపై గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్ల నిర్మాణాలు తదితర పథకాలను ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజా పాలనా కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**రాజంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఎల్ కంటే రాజ్ కుమార్ గౌడ్, అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎల్ కంటే నితీష్ గౌడ్ కు 60 వేల రూపాయల విలువైన సిఎం రిలీఫ్ పండ్ చెక్కులను శనివారం ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, లబ్ధి దారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిదని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు జూకంటి సుధాకర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు అంకం కృష్ణారావు, మాజీ సొసైటీ చైర్మన్ కాటికే బాలాజీ, జామిల్, రైమత్, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.



# ఇటుక బట్టి కార్మికుల పిల్లలకు పాదరక్షలు అందజేత

**రామారెడ్డి జనవరి 18 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని కన్నాపూర్ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలు ప్రతిరోజు రెండు కిలోమీటర్లు కాలినడకన పాఠశాలకు రావడం ఇబ్బందిగా ఉన్నందున విషయాన్ని గ్రహించిన పాఠశాల హెడ్మాస్టర్ బాలకిషన్ పాదరక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పెచ్చులూడిన అంగన్‌వాడీ భవనం పైకప్పు



**నాగిరెడ్డి పేట్,జనవరి18(ప్రజాజ్యోతి)** నాగిరెడ్డి పేట మండలంలోని జప్తి జానకంపల్లి అంగన్వాడీ పాఠశాల భవనం పైకప్పు ప్రమాదవశాత్తు పెచ్చులూడి పిల్లలు లేని చోట పడడంతో ప్రమాదం తప్పిందని అంగన్వాడి కార్యకర్త సబితా తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి శంకర్ నాయక్, గ్రామ మాజీ సర్పంచ్ దేశపోయిన సాయిలు అంగన్వాడీ పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ అంగన్వాడీ భవనం శిథిలావస్థకు చేరిందని అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదం జరగకముందే నూతన భవనాన్ని మంజూరు చేయాలని గ్రామస్థులు కోరారు.

# ప్రజలకు రోడ్డు భద్రత నియమాలు వివరిస్తున్న ఏఎస్ఐ కొండల్ రెడ్డి



**తాడ్వాయి జనవరి 18 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని రోడ్డు భద్రత నియమాలను ప్రజలకు తెలియజేస్తున్న తాడువాయి ఏఎస్ఐ కొండల్ రెడ్డి. ఈ సందర్భంగా ఏఎస్ఐ కొండల్ రెడ్డి మాట్లాడుతూ కచ్చితంగా వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, తాగి వాహనం నడప రాదని ప్రజలకు తెలియజేశారు. అతివేగంగా బండి నడప రాదని, మీ ఇంటి దగ్గర మీకోసం మీ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తారని, మీ అతివేగం వల్ల యాక్సిడెంట్ జరిగితే మీ భార్య పిల్లలు అనాథలవుతారని తెలిపారు. తాగి బండి నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లెల సమస్యల పై కాంగ్రెస్ నాయకుల పల్లె నిద్ర





**నాగిరెడ్డి పేట్ జనవరి18 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డి నియోజక వర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు మండలంలోని శుక్రవారం రాత్రి మండలంలోని తాండూర్,గోలి లింగాల గ్రామాలల్లో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించి పరిష్కరించే దిశగా మండల కో ఆర్డినేషన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పల్లెల్లో పల్లె నిద్ర కార్యక్రమం చేచేపడుతున్నామని ముందుగా గ్రామంలోని పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించి సమస్యల పరిష్కారానికి నిధులు ఎంత మేరకు అవసరం అవుతాయో అంచనా వేస్తామన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని, ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను,అభివృద్ధి పనులను ప్రతి గడపగడపకు తీసుకెళుతున్నామని తెలిపారు . ఈ కార్యక్రమంలో గోలిలింగాల గ్రామంలో నాయకులు సురేందర్ గౌడ్,సుధాకర్, మురళీ గౌడ్,శివ కుమా ,పర్వత రావు,మోహన్ రెడ్డి,బాబు పెంటరెడ్డి రవి,వెంకన్న మల్లేశం,లింగం,రాములు,ఎల్లప్ప,మారుతి రావు,షరీఫ్ తాండూర్ లో నాయకులు బండ బాబు,కృష్ణారెడ్డి, భూపాల్ రెడ్డి,దేవకుమార్, సోఫీ,యాదగిరి,శ్రీనాథ్,రాచర్ల రవి,వేముల సంగయ్య, మునిగే పల్లి సంగయ్య,హన్మంత్ రెడ్డి, రవి గౌడ్,మధు, నర్సాగౌడ్, ప్రభాకర్,మోహన్ రావు,లింగం,గోపాల్,రాజారాం పాల్గొన్నారు.